www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 21 డిసెంబర్ 2022
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



రహదారిపై ఉన్న మృతదేహాలు

రక్తమోడిన జాతీయ రహదారి

ప్యాచ్ వర్కులు చేస్తుండగా దూసుకెళ్లిన లారీ -నలుగురు కార్మికులు దుర్మరణం

వార్త మెయిన్ పేజీలో

రైసు మిల్లర్లకు రూ.200 కోట్ల బకాయిలు..!

◆భారీగా పేరుకుపోయిన అప్పులు
◆ఆత్మహత్యలే శరణ్యమని ఆవేదన
◆కరెంట్ బిల్లుల కోసం నోటీసులు

రాష్ట్ర ప్రభుత్వం నిర్లయం జిల్లాలోని రైసు మిల్లర్లకు సంకటంగా మారింది. రైతుల నుంచి తీసుకున్న ధాన్యం నిల్వ డబ్బులు చెల్లించడంలో మీన మేషాలు లెక్కిస్తోంది. రాష్ట్ర వ్యాపితంగా రైతుల బకాయిల విషయం పక్కనపెడితే రైసు మిల్లర్లకు మిల్లింగ్, ట్రాన్స్‌పోర్టు ఇతర బిల్లులు చెల్లించడం లేదు. వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పెండింగ్ పెట్టింది. జిల్లా వ్యాపితంగా 150 రైసు మిల్లులు న్నాయి. జిల్లా వ్యాపితంగా రూ.200 కోట్లు బకాయిలున్నాయి. ఇందులో ఇటీవల జిల్లాకు రూ.46 కోట్లు మంజూరు చేశారు. సివిల్ సప్లయ్‌లో జరిగిన భారీ కుంభకోణంతో ఎసిబి అధికారులు రికార్డులు స్వాధీనం చేసుకోవడంతో ఆ మొత్తం ఇవ్వ లేదు. కరెంట్ బిల్లులకు డబ్బుల్లేక రైసు మిల్లు యజమానులు ఇబ్బందులు పడుతున్నారు.

రైస్ మిల్లు...

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం రైతులు, మిల్లర్లు, ఇతర కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది. ప్రభుత్వం పౌరసరఫరా ద్వారా పేద ప్రజలకు బియ్యం పంపిణీచేస్తుంది. హాస్టళ్లలో చదివే విద్యార్థులకు బియ్యం అందిస్తుంది. ఇందుకోసం పెద్ద ఎత్తున ధాన్యం సేకరణ చేస్తున్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశంతో ఎన్నో ఏళ్లుగా సివిల్ సప్లయ్, ఎఫ్‌సిఐ ద్వారా ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నారు. గత మూడేళ్ల నుంచి పుట్టి రూ.16,660 ప్రభుత్వం ధర నిర్ణయించింది. సివిల్ సప్లయ్ ద్వార, రైతు భరోసా కేంద్రం నుంచి పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోలు చేశారు. ఈ ఏడాది జిల్లాలోనే 3.60 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం నేరుగా రైతుల నుంచి కొనుగోలు చేశారు. ఇందులో ఇంకా రైతులకు రూ.12 కోట్లు బకాయిలున్నాయి. రాష్ట్ర వ్యాపితంగా రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైసు మిల్లర్లకు కేటాయిస్తారు. రైసు మిల్లర్లు ధాన్యం ఆరబెట్టి, స్టాకేజ్ చేసి, బియ్యం ఆడించి, మళ్లీ సివిల్ సప్లయ్ గోడౌన్లకు రవాణా చేస్తారు. ఇందుకు గాను సివిల్ సప్లయ్ అధికారులు రైసు మిల్లర్లకు నగదు చెల్లించాల్సి ఉంటుంది. వైసిపి అధికారంలోకి వచ్చిన మూడేళ్ల నుంచి రైసు మిల్లులకు ఒక్క రూపాయి నిధులు మంజూరు చేయలేదని వాపోతున్నారు. రాష్ట్ర వ్యాపితంగా 1500 రైసు మిల్లులున్నాయి. జిల్లాలో 150 మిల్లులున్నాయి. ఇప్పుడు ప్రభుత్వం నుంచి నిధులు రాకపోవడంతో రైసు మిల్లర్ల పరిస్థితి ఆందోళన కరంగా మారింది.

రూ.200 కోట్ల బకాయిలు..!

రాష్ట్ర వ్యాపితంగా రైసు మిల్లర్లకు ప్రభుత్వం మూడేళ్ల నుంచి సుమారు రూ.2వేల కోట్లు బకాయిలున్నాయి. మిల్లర్లు ఒత్తిడితో ప్రభుత్వం రెండు నెలల క్రితం రూ.200 కోట్లు విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఇంకా రూ.1800 కోట్లు బకాయి ఉంది. జిల్లా వ్యాపితంగా 150 రైసు మిల్లులున్నాయి. మూడేళ్ల నుంచి ఒక్క రూపాయి చెల్లించలేదని రైసు మిల్లుల యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంతో ప్రభుత్వం రూ.200 కోట్లు విడుదల చేసింది. అందులో జిల్లాకు రూ. 36 కోట్లు విడుదల చేశారు. ఈ మొత్తం మిల్లర్లకు ఇచ్చే సమయంలో సివిల్ సప్లయ్ కార్యాలయంలో అవినీతి జరగడంతో ఎసిబి అధికారులు మొత్తం రికార్డులు స్వాధీనం చేసుకున్నారు. ఎవరికి ఎంత ఇవ్వాలో తెలియకపోవడం, బ్యాంక్ అకౌంట్స్ సీజ్ చేయడంతో ఎవరికి నగదు చెల్లించడం లేదు. ఈ పరిస్థితుల్లో రైసు మిల్లర్లు ఏం చేయాలో అర్థం కాని పరిస్థితులు నెలకొన్నాయి.

కరెంట్ బిల్లులు కట్టుకోలేకపోతున్నాం..

మూడేళ్ల నుంచి మాకు రావాల్సిన ఒక్క రూపాయి ఇవ్వలేదు. వందల సార్లు రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేశాం. మూడేళ్ల కాలంలో జిల్లాలో సుమారు రూ.200 కోట్లు బకాయిలున్నాయి. ఇటీవల రూ. 36 కోట్లు జిల్లాకు కేటాయించారు. అందులో ఒక్క రూపాయి మాకు రాలేదు. కరెంట్ బిల్లులు కట్టుకోలేని పరిస్థితుల్లో ఉన్నాం. రైతులను కాపాడాలనే ఉద్దేశంతో కలెక్టర్ ఆదేశాలతో మేం మిల్లింగ్ చేశాం. విద్యుత్ శాఖ అధికారాలు నెల సెలవు ఇచ్చి కేవలం మంగళ, శుక్రవారాలు మిల్లింగ్ చేయాలని చెప్పారు. కలెక్టర్ ప్రత్యేక ఆదేశాలతో మేం మిల్లింగ్ చేశాం. ఇప్పుడు విద్యుత్ శాఖ అధికారులు వచ్చి ప్రతి మిల్లుకూ రూ.5 నుంచి రూ.10 లక్షలు ఫైన్ విధించారు. ఏం చేయాలో అర్థం కావడం లేదు. ప్రభుత్వం మా నగదు మాకు ఇవ్వకపోతే ఆత్మహత్యలే శరణ్యంగా ఉంది.

వై. రంగయ్యనాయుడు, రైసు మిల్లర్ల అసోషియేషన్ నాయకులు

పొట్టేపాళెం కలుజుపై
హై లెవల్ బ్రిడ్జి నిర్మించాలి

సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా

ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-నెల్లూరు : నిత్యం ప్రమాదాలకు నిలయంగా ఉన్న పొట్టేపాళెం కలుజుపై హై లెవల్ బ్రిడ్జి నిర్మించి ప్రజల ప్రాణాలను కాపాడాలని సిపిఎం డిమాండ్ చేసింది. మంగళవారం సిపిఎం రూరల్ మండల కమిటీ, సిపిఎం బుచ్చి మండల కమిటీలు సంయుక్తంగా పొట్టేపాళెం కలుజుపై హై లెవల్ బ్రిడ్జి నిర్మించాలంటూ ఆ ప్రాంతంలో ధర్నా చేపట్టాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడారు. గడిచిన 7 ఏళ్లుగా పొట్టే పాళెం కలుజు నుంచి వరద నీరు పెన్నా నదిలోకి ప్రవహిస్తుందన్నారు. ఈ ప్రవాహం కారణంగా అనేక ద్విచక్ర వాహనాలు, భవన నిర్మాణ పనులకు ఇసుక తరలించే ట్రాక్టర్లు ప్రమాదానికి గురౌతున్నాయన్నారు. ఈ కలుజు మార్గం ద్వారా వేదగిరి లక్ష్మినరసింహస్వామి, జొన్నవాడ కామాక్షితాయి దేవాలయాలను సందర్శించేందుకు యాత్రికులు నిరంతరం రాకపోకలు సాగిస్తుంటారన్నారు. ఆ సమయంలో పొట్టేపాళెం కలుజులో నీటి ప్రవాహానికి వాహనాలు పడిపోయి ప్రమాదాలు జరిగిన సమయంలో పలువురు మృత్యువాత పడ్డారన్నారు. వరద నీటి ప్రవాహం కారణంగా కలుజుకు ఇరువైపులా రహదారి పూర్తిగా ధ్వంసమైన ప్రమాదాలు జరుగుతు న్నాయన్నారు. జిల్లా అధికార యంత్రాంగా స్పందించి అక్కడ హై లెవల్ బ్రిడ్జి నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సిపిఎం నెల్లూరు రూరల్ మండల కార్యదర్శి ఆలూరు తిరుపాలు, సిపిఎం బుచ్చిరెడ్డిపాలెం మండల కార్యదర్శి గండవరపు శ్రీనివాసులు మాట్లాడుతూ నవంబర్‌లో వర్షాల కారణంగా నాలుగు రోజులు రాకపోకలు నిలిచిపోయన్నారు. ఈ ఏడాది జిల్లాలో పర్యటించిన సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పొట్టిపాలెం కలు జుపై హై లెవల్ బ్రిడ్జి నిర్మించేందుకు వాగ్దానం చేశారన్నారు. ఆ వాగ్దానం ఇప్పటి వరకూ అమలుకు నోచుకోలేదన్నారు. తక్షణమే ఆ ప్రాంతంలో హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు పొట్టి పాలెం చంద్రమౌళి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పి శ్రీరాములు, సిపిఎం రూరల్ మండల నాయకులు పి జనార్ధన్, ముత్యాల నాగయ్య, పి. చెంచయ్య, ఎడవల్లి రమణయ్య, బుచ్చిరెడ్డిపాలెం మండల నాయకులు తంబి రమణయ్య, న న్నం మాధవ, పోతంశెట్టి శ్రీనివాసులు, ఎస్.కె మునీర్, మద్దిశెట్టి సురేష్, ఎంఎస్‌కె అమీర్ భాష, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బత్తల కష్ణయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు కొండా ప్రసాద్ దేవరపాలెం, మూలాపేట ప్రాంతాలకు చెందిన ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దళిత ద్రోహి అని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి విమర్శించారు. మంగళవారం మంత్రి ఎంపిడిఒ కార్యాలయ ప్రాంగణంలో గహ నిర్మాణ పథకం క్రింద ఎస్‌టి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అయన మాట్లాడుతూ చంద్రబాబు అధికారంలో వున్నపుడు దళితులు, వెనుకబడిన వర్గాల ప్రజలను హీనంగా చూశారన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా, 32 లక్షల కుటుం బాలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇళ్ల స్థలాలు అందిం చారన్నారు. నేడు జరిగే సిఎం జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని జగనన్న పచ్చతోరణం కార్యక్రమం కింద మంత్రి మొక్కలను పంపిణీ చేశారు. కమ్యూనిటీ కో ఆర్డినేటర్ శ్రీనివాసులు పర్యవేక్షణలో, సంఘమిత్ర అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ శైలజ ఆధ్వర్యంలో సంఘబంద్ గ్రూపుల మహిళలు వేసిన రంగవల్లులను మంత్రి వీక్షించి, అభినందించారు. బహుమతులు అందజేశారు. వైసిపి నాయకులు చిల్లకూరు సుధీర్ రెడ్డి, ఉప్పల శంకరయ్య గౌడ్, ఎంపిపి స్వర్ణలత, ఇసనాక రమేష్ రెడ్డి, మన్నెం సుబ్రహ్మణ్యం గౌడ్, కావల్ రెడ్డి హరిచంద్రారెడ్డి, జెడ్పిటిసి శేషమ్మ, ఎంపిడీఓ హేమలత, తాసిల్దార్ హమీద్ పాల్గొన్నారు.

ఆక్వా జోన్ ఏర్పాటు చేయొద్దు

ప్రజాశక్తి -ఉలవపాడు : మండలంలోని కరేడు పంచాయతీ కార్యాలయంలో ఆక్వా జోన్ రిసర్వే ఆమోదంపై మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తమ ప్రాంతాన్ని ఆక్వా జోన్ పరిధిలో చేర్చొద్దంటూ టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామస్తులు అభ్యంతరం తెలిపారు. ఆక్వా జోన్ కారణంగా తమ ప్రాంతంలో భూమి, నీరు, గాలి కలుషితమవుతాయని తెలిపారు. ఆక్వా జోన్ ఏర్పాటుకు తాము అంగీకరిం చబోమంటూ అధి కారులకు వినతి పత్రం ఇచ్చారు. పెద పల్లెపాలెం గ్రామాన్ని కొత్తపల్లి పాలెం సచివాల యాల పరిధిలో చేర్చారని, దాని వల్ల ఇబ్బందులు పడుతున్నామన్నారు. అక్రమంగా తిరుగుతున్న వాటర్ ట్యాంకర్ల కారణంగా రోడ్డు పాడైపోయిందని అధికారులకు ఫిర్యాదు చేశారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు కన్నా ప్రసాదు, పోలుబోయిన శ్రీనివాసులు, శ్రీనివాస్ రెడ్డి, హరిబాబు, బంగారురెడ్డి, రాసాని కష్ణ, బాలచంద్రరావు, బాలమురళి, వాయిల శ్రీను, నడియ్య పెనుగొండయ్య, ఆదాము, రేగలగడ్డ శ్రీను, కె వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

22న వాలీబాల్ క్రీడాకారులకు శిక్షణ

ప్రజాశక్తి -ఉలవపాడు : ప్రకాశం జిల్లా అండర్ 19 బాలుర జట్టుకు ఎంపికైన క్రీడాకారులకు ఈ నెల 22న ఉదయం 10 గంటలకు ఇవి ఎస్ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉలవపాడులో అండర్ 19 జిల్లా వాలీబాల్ కోచింగ్ క్యాంపు నిర్వహించనున్నట్లు ప్రకాశం జిల్లా ఇంటర్మీడియట్ విద్య ఆర్ఐఒ ఎ సైమన్ , అండర్ 19 కార్యదర్శి కె ఆదినారాయణ తెలిపారు. వీరాస్వామి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా అండర్ 19 బాలుర వాలీబాల్ క్యాంపు నిర్వహించుటకు కావాల్సిన ఆర్థిక సహాయ సహకారాలను కెవిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కోణం ఈశ్వరమ్మ, బద్దిపూడి సర్పంచ్ అయిన కోణం అనిల్ కుమార్ రెడ్డి ఇస్తున్నారని తెలిపారు. వివరాల కోసం కళాశాల పిడి అయినటువంటి కె శంకర్రావు ఫోన్ 9848125706 నెంబర్ కు సంప్రదించాలని కోరారు.

రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు

ప్రజాశక్తి-వలేటివారిపాలెం : పంచాయతీ రాజ్‌శాఖ పరిధిలో పలురోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరైనట్లు పిఐయు ఎఇ హనుమంతరావు మంగళ వారం తెలిపారు. 67 రోడ్లుకు సంబంధించి రూ. 55 కోట్లతో ప్రతిపాదనలు ఉన్నతాధికారులకు పంపినట్లు చెప్పారు. 4 పనులకు గాను రూ. 5.11 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. చుండి నుంచి పోలినేని చెరువు వెళ్లే రోడ్డు 4.6 కిలోమీటర్లకు రూ. 104 లక్షలు మంజూరైనట్లు పేర్కొన్నారు. కందుకూరు మండలం కోవూరు నుంచి పందలపాడుకు పది కిలోమీటర్లు, రూ. 1.98 కోట్లు, గుడ్లూరు మండలం ఆర్.సి.అగ్రహారం నుంచి గుడ్లూరు వరకు వయా అడవిరాజుపాలెం వరకు పది కిలోమీటర్లు రూ.1.88 కోట్లు, కందుకూరు నుంచి ఉలవపాడు వెళ్లే మార్గంలో మన్నే కోటి సమీపంలో కల్వర్టుకు రూ.17.23 లక్షలు నిధులు విడుదలయ్యాయని హను మంతరావు తెలిపారు. పోలినేనిచెరువు రోడ్డుకు మరమ్మత్తు పనులు ప్రారంభమయ్యాయన్నారు. ఎఎంసి నిధులతో పనులు చేపడుతున్నట్లు చెప్పారు.

'మెడికవర్'లో అరుదైన శస్త్ర చికిత్స

ప్రజాశక్తి-నెల్లూరు : మెడికవర్ హాస్పిటల్ వైద్యులు అరుదైన ఆపరేషన్ ను విజయ వంతంగా నిర్వహించారు. మంగళవారం మెడికవర్ హాస్పిటల్ డాక్టర్ శశిధర్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా శశిదర్‌రెడ్డి మాట్లాడుతూ తిరుపతిజిల్లా గూడూరుకు చెందిన 65 ఏళ్ల నరసింహులు ఐదేళ్ల నుంచి మోకాలు నొప్పితో బాధపడుతున్నారన్నారు. బాధితుడు మెడికవర్ హాస్పిటల్‌కు వచ్చా రన్నారు. పరీక్షించి మోకీళ్ల అరిగిపోయి ఉన్నట్లు గుర్తించామన్నారు. కేవలం 20 శాతం కదలికలు ఉన్నట్లు గుర్తించామన్నారు. కుటుంభసభ్యుల అంగీకారంతో వైద్యనిపుణులు అన్నీ పరీక్షలు పూర్తయిన తర్వాత హాస్పిటల్ సెంటర్ హెడ్ డాక్టర్ గణేష్ పర్యవేక్షణలో డాక్టర్ శశిధర్ రెడ్డి ఆపరేషన్ ప్రారంభించారు. అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ప్రస్తుతం రోగి నరసింహులు పూర్తిగా కోలుకున్నారు. హాస్పిటల్ సెంటర్ హెడ్ డాక్టర్ గణేష్ , ఇతర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖకు పురస్కారాలు

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లాలోని ప్రభుత్వ వైద్యశాలల్లో స్వచ్ఛభారత్ అభియాన్ (కాయకల్ప), నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్ గుర్తింపు కార్యక్రమాల అమలులో జిల్లా వైద్యారోగ్య శాఖకు జాతీయ, రాష్ట్ర, జిల్లాస్థాయిలో పురస్కారాలు అందుకోనుంది. దీంతో వైద్యారోగ్యశాఖ సిబ్బందిని పేరు పేరునా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో డిస్ట్రిక్ క్వాలిటీ అస్యూరెన్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ వైద్యశాలల్లో మెరుగైన వసతుల కల్పన, అత్యాధునిక వైద్య పరికరాల ఏర్పాటు, పరిశుభ్రతా చర్యలు తదితర అంశాలపై కలెక్టర్ చర్చించారు. స్వచ్ఛభారత్ అభియాన్ (కాయకల్ప)లో జాతీయ స్థాయిలో పురస్కారాలు అందుకొనేందుకు అర్హత పొందిన ఆత్మకూరు ఆసుపత్రి, ఉలవపాడు సిహెచ్‌సి , రాష్ట్రస్థాయిలో రామతీర్థం పి హెచ్ సి, జిల్లాస్థాయిలో రాపూరు, పొదలకూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, వరిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధి కారులకు మెమొంటోలను కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్ గుర్తింపు పొందిన ఆత్మకూరు జిల్లా ఆస్పత్రి, లక్ష్య కార్యక్రమాల అమలులో పురస్కారాలు పొందిన కావలి, గూడూరు, కందుకూరు, ఆత్మకూరు వైద్యాధి కారులను కలెక్టర్ అభినందించారు. డి ఎం హెచ్ ఓ పెంచలయ్య, డి సి హెచ్ ఎస్ రమేష్ నాథ్, ఎపిఎంఎస్ఐడిసి ఈఈ విజయభాస్కర్, క్వాలిటీ అస్యూరెన్స్ ప్రతినిధులు భరత్, క్రాంతి, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆహ్లాదకరంగా పార్క్‌ను తీర్చిదిద్దాలి

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలోని స్వతంత్ర పార్కుకు ఒక చారిత్రాత్మకత గుర్తింపు ఉందని, ఈ నేపథ్యంలో ఆ పార్కు సందర్శకులకు ఆహ్లాదాన్ని అందించేలా తీర్చిదిద్దాలని నగర పాలక సంస్థ కమిషనర్ హరిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక గాంధీబొమ్మ కూడలి సమీపంలోని పార్కును అధికారులతో కలిసి పరిశీలించారు. బందావనం రెసిడెన్షియల్ హౌసింగ్ అసోసియేషన్ ప్రతినిధులు, నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

మాతా శిశు మరణాలను నివారించాలి

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలోని డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో జిల్లాలో ఇటీవల కాలంలో సంభవించిన మాతృమరణాలపై సమీక్షించారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో అధికారి డాక్టర్ ఎం.పెంచలయ్య ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సంభవించిన మాత మరణం గురించి ఆ కేంద్ర వైద్యఆరోగ్య సిబ్బందిని విచారించారు. జిల్లా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వైద్యురాలు కవిత ,వసుంధర, డాక్టర్ ఉమాదేవి, డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయ డెమో శ్రీనివాసులు, హెల్త్ ఎడ్యుకేటర్ జి. సునీత, డిపిహెచ్‌ఎన్‌ఓ జి. భూలోకమ్మ, స్టాటిస్టికల్ ఆఫీసర్ సహన పాల్గొన్నారు.

నేడు 'గడపగడపకు మన ప్రభుత్వం'

పొదలకూరు : మండలంలోని బత్తులపల్లి గ్రామంలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమానికి మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి హాజరవుతారని మండల వైసిపి నాయకులు మంగళవారం వెల్లడించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఉత్తమ ర్యాంకు సాధిస్తాం..

మాట్లాడుతున్న కమిషనర్ హరిత

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో ప్రణాళికాబద్ధమైన పారిశుద్ధ్య నిర్వహణను చేపట్టి కేంద్ర ప్రభుత్వం రూపొందించిన స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో ఉత్తమ ర్యాంకు సాదించాలని కమిషనర్ హరిత ఆకాంక్షించారు. మంగళవారం కమిషనర్ కార్యాలయంలో ఇంజనీరింగ్, ఆరోగ్య శాఖ అధి కారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ గార్బేజ్ ఫ్రీ సిటీగా రూపొందించేందుకు పారిశుద్ధ్య నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం సూచించిన ప్రమాణాలను పాటిస్తూ ఉన్నత ఫలితాలను పొందుదామని తెలిపారు. నగర పాలక సంస్థ అన్ని విభాగాల సమిష్టి కషితో గత ఏడాది సాధించిన ర్యాంకు కన్నా ఉత్తమమైన ర్యాంకును ఈ ఏడాది సాధించేలా ప్రతిఒక్కరూ కషి చేయాలని సూచించారు. ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, ఇంజనీరింగ్ విభాగం ఉన్నతాధికారులు సంపత్ కుమార్, శ్రీనివాస్ సంజయ్ పాల్గొన్నారు.

మొక్కలు నాటిన ప్రజా ప్రతినిధులు

వలేటివారిపాలెంలో

ప్రజాశక్తి-వలేటివారిపాలెం : సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఎంపిడిఒ కార్యాలయ ఆవరణంలో మంగళవారం మొక్కలు నాటారు. ఎంపిపి పొనుగోటి మౌనిక, జెడ్‌పిటిసి ఇంటూరి భారతి ముఖ్య అతిథులుగా హాజరై మొక్కలు నాటారు. వైసిపి నాయకులు ఇంటూరి హరిబాబు, పరిటాల వీరాస్వామి, అనుమోలు వెంకటేశ్వర్లు, కట్టా హనుమంతరావు, ఇరపని అంజయ్య, సర్పంచ్‌లు ఇరపని సతీష్, డేగా వెంకటేశ్వర్లు, వింజం వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ వరికూటి సంజీవరెడ్డి, యాళ్ళ శివకుమార్‌రెడ్డి, నాగిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, మాలకొండారెడ్డి, బచ్చు మాల్యాద్రి, గుత్తా గోపి తదితరులు పాల్గొన్నారు. కొండసముద్రం సచివాలయంలో ఆ గ్రామసర్పంచ్ మన్నం వెంగమ్మ, వెంకట రమేష్ మొక్కలు నాటారు. ఉపసర్పంచ్ కొల్లి వెంకట నరశింహం, ఫీల్డ్ అసిస్టెంట్ నలమోతు హరిబాబు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -ఉలవపాడు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని ముందస్తుగా మండల కేంద్రమైన ఉలవపాడులోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో ఎంపిడిఒ చెంచమ్మ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఎంపిపి మస్తానమ్మ, ఉలవపాడు సర్పంచ్ నాగలక్ష్మి, చాగొల్లు సర్పంచ్ లేళ్లపల్లి లతా చంద్రశేఖర్, వైస్ యంపిపిలు యస్.డి ఫజులు, రవణయయ్య, కో ఆప్షన్ సభ్యులు ఖాదర్ భాష, వైఎస్సార్ నాయకులు రామాల శింగారెడ్డి, చీమకుర్తి కిష్టారెడ్డి, నన్నం.పోతురాజు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.


ఉలవపాడులో...

పేకాటరాయుళ్లు అరెస్టు

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలోని రామలింగాపురంలో ఓ జూద గృహంపై పోలీసులు సోమవారం రాత్రి ఆకస్మిక దాడి చేశారు. ఈ దాడిలో పాత నిందితుడు కృష్ణసింగ్, మరో 11 మంది పేకాట రాయుళ్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 3లక్షలా 80 వేల నగదు, 14 సెల్‌ఫోన్లు, ఒక ఐ-10 కారు, ఒక బులెట్ మోటారు సైకిల్‌ను సీజ్ చేసినట్లు నగర డిఎస్‌పి డి.శ్రీనివాసులరెడ్డి తెలిపారు. మంగళవారం బాలాజీనగర్ పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిందితుల వివరాలను వెల్లడించారు. నిందితులను కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు.

గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి-నెల్లూరు : స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంట్ బ్యూరో అధికారులు నగరంలోని ఆర్‌టిడి కాలనీలో మంగళవారం ఆకస్మిక తనిఖీలు చేవారు. విక్రయించేందుకు సిద్ధంగా ఉన్న రెండున్న కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గాలం సిద్దయ్య, అరవ సునీల్‌ను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సెబ్ పోలీసు అధికారులు విలేకర్ల సమా వేశంలో నిందితుల వివరాలు వెల్లడించారు. సెబ్ డిఎస్‌ఈఒ కె.లక్ష్మి పర్యవేక్షణలో అసిస్టెంట్ ఎన్ఫోర్స్‌మెంట్ సూపరిం టెండెంట్ ఎస్ కృష్ణకృషోర్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారన్నారు. తనిఖీలల్లో అక్రమంగా రెండున్న కేజీ గంజాయి ఉన్న నింది తులను గుర్తించా మన్నారు. వీరిని విచారించగా విశాఖజిల్లా ఏజెన్సీ ఏరియా నుంచి కేజీ రూ.4వేల లెక్కన ఏడున్నర కేజీ గంజాయి కొనుగోలు చేసినట్లు వెల్లడించరాని తెలిపారు. నిందితులను కోర్టులో హాజరపరిచినట్లు తెలిపారు.

కారుణ్య నియామకాలు చేపట్టాలి

ప్రజాశక్తి-నెల్లూరు : నగర పాలక సంస్థలో విధులు నిర్వహిస్తూ మృతిచెందిన వారి కుటుంబాలకు ఆర్థిక చేయూత అందించే దిశగా కారుణ్య నియామకాలను బాధ్యతగా చేపట్టాలని కమిషనర్ హరిత అధికారులను ఆదేశించారు. కమిషనర్ ఛాంబర్‌లో మంగళవారం డిప్యూటీ కమిషనర్, సెక్రటరీ, మేనేజర్, అన్ని విభాగాల సూపరిం టెండింగ్ అది కారులతో సమీక్షా సమా వేశాన్ని నిర్వహిం చారు. కమిషనర్ మాట్లాడుతూ నగర పాలక సంస్థలోని అన్ని విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, సెక్రెటరీ హేమావతి, మేనేజర్ ఇనా యతుల్లా, అన్ని విభాగాల సూపరింటెండింగ్ అధికారులు పాల్గొన్నారు.

పెంచలకోనలో అభిషేకాలు

ప్రజాశక్తి -రాపూరు

మండలంలోని పెంచలకోన లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం లో మంగళవారం స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పుష్పలాం కరణ జరిగింది. కళ్యాణోత్సవం, గరుడసేవ వంటి కారక్రమాలు వైభవంగా నిర్వహించారు.

ఆర్‌టిసి కార్మికుల ధర్నా

ప్రజాశక్తి -రాపూరు

ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్ రాపూరు డిపో కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం డిపో గేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఆర్‌టిసి కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రీజనల్ బాధ్యులు కెఎస్ వాసు, డిపో అధ్యక్ష కార్యదర్శులు ఎన్ వెంకటేశ్వర్లు, కెఎస్ వాసులు, ట్రెజరర్ పి లక్ష్మయ్య, డిపో జాయింట్ సెక్రటరీ ఈశ్వర య్య, గ్యారేజ్ కార్యదర్శి వెంకటయ్య పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న కార్మికులు

డబ్ల్యుహెచ్ఒ బృందం పరిశీలన



ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలోని చిరమన గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ "డబ్ల్యుహెచ్ఒ" బృందం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న మాతా శిశు సంరక్షణ కార్యక్రమాలను పరిశీలించారు. ఆరోగ్య సేవలు, ఎలా అందుతున్నాయో పరిశీలించి, రికార్డ్స్ తనిఖీ చేశారు. చిరమన గ్రామంలోని కొందరు తల్లులు బిడ్డలకు అందుతున్న ఆరోగ్య సేవలపై వారి గృహాల వద్దకు వెళ్లి పరిశీలించారు. పిహెచ్‌సి సిబ్బంది పనితీరుపై డబ్ల్యుహెచ్ఒ బృందం సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డబ్ల్యుహెచ్ఒ డాక్టర్ సల్మాన్, శ్రీసాయి, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ పి.రామతులసిరామ్, బి.మేరీ, సుధారాణి, పిహెచ్ఎన్ జ్యోతి, ఎఎన్ఎంలు, ఆశ కార్యకర్త, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

క్వారీ వల్లే ప్రమాదాలు..

- అఖిలపక్షం పరిశీలన ఏమైందంటూ కాంగ్రెస్ విమర్శ

ప్రజాశక్తి-కావలి : జలదంకి మండలం గోపవరపుపాళెంలో అధికార పార్టీ నేతలు వరవంటను ధ్వంసం చేశారని పరిశీలనకు వచ్చిన జలదంకి మండల అఖిలపక్ష నేతలకు మండలంలోని? అన్నదాన క్వారీ వల్ల రైతులకు జరిగే నష్టాలు తెలియవా?' అని జలదంకి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరేంద్ర చౌదరి, గట్టుపల్లి ఉప సర్పంచ్ గుమ్మలంపాటి సుబ్బారావులు విమర్శించారు. మంగళవారం పట్టణంలోని 'జర్నలిస్ట్ క్లబ్'లో వారు మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. జలదంకి మండలంలో నిజ నిర్ధారణ పేరుతో పర్యటించి గోపవరపుపాళెంలో రైతుల పంటను పరిశీలించారన్నారు. అనంతరం వారు అసలు అక్కడ ఏం జరిగిందో తెలుసుకోకుండా వారికి నచ్చినట్లు మాట్లాడటం సమంజసం కాదన్నారు. ఒక రైతుకు అన్యాయం జరిగిందని మాట్లాడే ఈ అఖిలపక్ష నేతలు అన్నదాన క్వారీ వల్ల రైతులకు జరిగే నష్టాలు కూడా ప్రశ్నించకపోవడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. అలానే క్వారీ వల్ల జరిగే నష్టాలను ప్రశ్నించిన గట్టుపల్లి ఉపసర్పంచ్ గుమ్మలంపాటి సుబ్బారావును చంపేస్తామని బెదిరిస్తే ఎందుకు పరామర్శించలేదో తెలపాలన్నారు. అనంతరం గట్టుపల్లి ఉపసర్పంచ్ సుబ్బారావు మాట్లాడుతూ అన్నదాన క్వారీ యజమానిని తాను డబ్బులు డిమాండ్ చేశానని తెలిపే ప్రసాద్ అనే నాయకుడు గతంలో అదే క్వారీపై సమాచారం కట్టిన ఆయన ఎంతడబ్బులు తీసుకున్నారో తెలియచేయాలన్నారు. క్వారీ యజమాని వల్ల తనకు ప్రాణహాని ఉందని పోలీసులకు తెలిపినా ఇంతవరకు చర్యలు లేవన్నారు. ఇప్పటికీ క్వారీ యజమాని వల్ల ప్రాణహాని ఉందని, తనకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో చింతలపాలెం గ్రామస్థుడు మల్లికార్జున పాల్గొన్నారు.

పసుపు రైతులకు పరిహారం కల్పిస్తాం..

ప్రజాశక్తి-ఉదయగిరి : నష్టపోయిన పసుపు రైతులకు పరిహారాన్ని కల్పిస్తామని ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక వైసిపి క్యాంప్ కార్యాలయంలో ఎపి రైతు సంఘం నాయకుల ఆధ్వర్యంలో రైతులతో సొసైటీ అధ్యక్షులు కల్లూరి రమణారెడ్డి ప్రచార కార్యదర్శి శాంతి కుమారితో పసుపు రైతుల ఆవేదనలు వినిపించారు. స్పందించిన ఎంఎల్ఎ అధికారులతో చర్చించి నష్టపోయిన రైతులను ఆదుకుంటామని హామీనిచ్చారు. అనంతరం ఎంఎల్ఎను కొట్టాలపల్లి సొసైటీ అధ్యక్షులు కల్లూరి వెంకటేశ్వర్‌రెడ్డి శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డికి, ప్రచార కార్యదర్శి శాంతికుమారికి రైతులు అభినందనలు తెలిపారు.

అథ్లెటిక్స్‌లో 'శ్రీచైతన్య' సత్తా..

ప్రజాశక్తి-కావలి : విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం అంతర్ కళాశాల అథ్లెటిక్స్ పోటీలలో బాలికల విభాగంలో కావలి శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థినులు, వ్యక్తిగత ప్రతిభను సత్తా చాటారు. ఈ పోటీలలో జి.మంజూష 100మీటర్ల హర్డిల్స్ విభాగంలో బంగారుపతకం మరియు హైజంప్400 మీటర్ల హర్డిల్స్ విభాగంలో ద్వితీయస్థానం, 400మీటర్ల పరుగు పందెంలో గృతీయ స్థానంను కైవసం చేసుకున్నారు. తనతో పాటు పి.ఇందు ట్రిపుల్ జంప్ ప్రో ద్వితీయ స్థానం, పి.యమున షాట్‌పుట్‌లో తృతీయ స్థానం కె.కార్తీక, సమీరా, ఎస్.భార్గవి 4x100మీటర్స్, 4x400 మీటర్స్ రిలేవిభాగంలో తృతీయ స్థానాన్ని సాధించారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ జెలవాడ రవికుమార్, డైరెక్టర్ పి.జానకిరామ్, ప్రిన్సిపల్ పి.వి.రావులు మాట్లాడుతూ తమ విద్యార్థులకు ఉన్నత విలువలతో కూడిన విద్యతోపాటు క్రీడలకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. అందువల్లే యూనివర్సిటీ స్థాయిలో గేమ్స్ తోపాటుగా అథ్లెటిక్స్ విభాగాలలో కూడా తమ విద్యార్థులు సత్తాచాటుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో రవికాంత్, బోధన సిబ్బంది, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కె.రవిపాల్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీపై గ్రామసభ



ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని విరువూరు గ్రామపంచాయతీ పరిధిలో 2021, 2022 సంవత్సరాలకు సంబంధించిన ఉపాధి హామీ పనులపై మంగళవారం గ్రామసభ నిర్వహించారు. 2020-2021 సంవత్సరం 17 పనులకు గానూ 3123545, 2021-2022 ఇజిఎస్ 15. 3791063 పనులపై డిఆర్‌పి కె.నాగేశ్వరరావు సోషల్ ఆడిట్ చేశారు. పని ప్రదేశాలను పరిశీలించి పూర్తిస్థాయిలో ఎంక్వయిరీ చేశారు. అనంతరం మంగళవారం సచివాలయంలో గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమానికి ఎస్ఆర్‌పి కాంతయ్య, పంచాయతీ కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



ప్రజాశక్తి-సీతారామపురం : మండలంలోని బాలయపల్లి సచివాలయం పరిధిలోని పోకల వారిపల్లి గ్రామానికి చెందిన అప్పని వెంకటేశ్వర్లు ఇటీవలే మరణించగా, ఆయన భార్య అప్పని సుబ్బమ్మకు వైఎస్ఆర్ బీమా తక్షణ సహాయం కింద రూ.10వేలను మంగళవారం అందించారు. కార్యక్రమంలో బాలయపల్లి ఉపసర్పంచ్ కర్రా ప్రకాశం, వెల్ఫేర్ అసిస్టెంట్ ప్రతాప్, వాలంటీర్లు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పవనన్న ప్రజాబాట



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పవన్ కళ్యాణ్‌ను ముఖ్యమంత్రి చేయాలన్న దృఢ సంకల్పంతో, ప్రజల ఆశీర్వాదంతో కొనసాగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం మంగళవారం 38వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి నలిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ త్వరలో జనసేనాని పవన్ కళ్యాణ్ వారాహి రథంపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజాయాత్ర చేస్తున్నట్లు, ప్రజలందరి ఆశీస్సులతో 2024లో పవన్‌కళ్యాణ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడుతుందని తెలియజేశారు. అన్ని సౌకర్యాలతో ఆత్మకూరు మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలంటే ప్రజలందరూ జనసేనకు ఓటువేసి పవన్‌కళ్యాణ్‌ను ముఖ్యమంత్రి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వంశీ, నాగరాజు, భాను, హజరత్ పాల్గొన్నారు.

గిరిజనులకు అవగాహన

ప్రజాశక్తి-అల్లూరు : ప్రతి ఒక్కరూ ఈశ్రం కార్డులు పొందాలని అల్లూరు పంచాయతీ కార్యదర్శి వరప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని నగర పంచాయతీ పరిధిలోని నార్త్‌మోపూరు గిరిజన కాలనీలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్డు ద్వారా రూ.2 లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. ఎలాంటి ఖర్చు లేకుండా ఉచితంగా ఈ కార్డులను ప్రభుత్వం అందిస్తుందని వివరించారు. ప్రతి ఒక్కరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గోళ్ల సతీష్, తదితరులున్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

ప్రజాశక్తి-కొడవలూరు : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి సేవా కార్యక్రమంతో జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు తెలిపారు. సిఎం జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక ఎంపిడిఒ, తహశీల్దార్ కార్యాలయాల్లో మంగళవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చలపతిరావు మాట్లాడుతూ నిరంతరం ప్రజల బాగు కోసం పరితపించే రాష్ట్ర ముఖ్యమంత్రి జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో నిర్వహించడం ద్వారా జగన్మోహన్ రెడ్డి ఆనందిస్తారన్నారు. అందువల్లే ఆయన జన్మదినమైన బుధవారం రోజు కూడా మండలంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ పి.సుబ్రహ్మణ్యం, వైసిపి నాయకులు మండల కన్వీనర్ గంధం వెంకట శేషయ్య, పిట్టి సూర్యనారాయణ, మల్లికార్జున, ఇఒపిఆర్‌డి నాగరాజు, రాజేష్ రెడ్డి, బెల్లంకొండ నగేష్ నాయుడు, తాతారావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటినుంచి విద్యుత్ సరఫరాలో మార్పులు

ప్రజాశక్తి-వరికుటపాడు : మండలంలోని పెద్దిరెడ్డిపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని విరువూరు ఫీడర్‌లో సరఫరా అయ్యే త్రీపేస్ విద్యుత్‌లో బుధవారం నుంచి మార్పు వస్తుందని ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని వరికుంటపాడు ఎఇ కుద్దూష-బాషా తెలిపారు. ప్రతిరోజ ఉదయం 8 నుండి 5గంటల వరకు ఇవ్వాల్సిన త్రీ పేస్ కరెంట్ బుధవారం నుంచి హెచ్‌విడిఎస్ వర్క్ కారణంగా ఉదయం 4గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు ఇస్తున్నట్లు తెలిపారు.

భూ రక్ష పథకంతో రైతులకు మేలు..

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్

మాట్లాడుతున్న ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పథకంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని, దీనికి తోడు గ్రామాలలో ఎలాంటి భూ వివాదాలు లేకుండా చేసుకోవచ్చని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని ఒకరోజు ముందు పట్టాలు పంపిణీ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రెవెన్యూ అధికారులు గత కొన్ని నెలలుగా మోడల్ గ్రామాలుగా ఎంపిక చేసిన చోట్ల రీ సర్వే భూ వివాదాలు సమసి పోయేలా చర్యలు చేపట్టాలన్నారు. ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులైన రైతులకు ఈ హక్కు పత్రాలతో భవిష్యత్తులో రుణాలు లభిస్తాయని, వ్యవసాయం సులభతరం కానుందని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో దూరదృష్టితో ఆలోచించి రీ సర్వే చేయించడం సంచలనాత్మక నిర్ణయమన్నారు. బ్రిటీష్ ప్రభుత్వం గత 110 సంవత్సరాలు క్రితం భూములు రీసర్వే జరుపుతుండడంతో రైతులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఆత్మకూరు నుడా పరిధిలో చేరడంతో 15 వేల ఇళ్ల అదనంగా ఇళ్ల స్థలాలకు లబ్ధిదారులను గుర్తించి వారికి అనుమతులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఆత్మకూరు పట్టణ అభివృద్ధి కోసం మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నట్లు త్వరలోనే ఆ పనులు ప్రారంభమవుతాయన్నారు. ఇదే క్రమంలో మున్సిపల్ పరిధిలో పలు లేఅవుట్లు ఏర్పడుతున్నాయని వాటిలో ప్రభుత్వ భూములు కాలువ పోరంబోకు భూములు కలిపి లేఅవుట్లు వేస్తుండటంతో వాటిని కొనుగోలు చేసే లబ్ధిదారులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ఇందుకోసం అన్ని శాఖల అధికారులు ఓ కమిటీగా ఏర్పడి లేఅవుట్ల ఏర్పాటుకు వారి అనుమతులు పొందేలా చర్యలు చేపట్టాలని ఆర్‌డిఒకు సూచించారు. అనంతరం ఆర్‌డిఒ కరుణకుమారి మాట్లాడుతూ గత ఎన్నో సంవత్సరాల నుంచి ప్రజలు ఏర్పడిన భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే విధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బృహత్తరమైన వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు - భూ రక్ష పథకం చేపట్టారని తెలిపారు. ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ లబ్ధిదారులకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పట్టాలు అందించడం ప్రతి ఒక్కరూ గర్వించ దగ్గ విషయమని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకట రమణమ్మ, వైస్ చైర్మన్ షేక్ సర్దార్, మున్సి పల్ కమిషనర్ ఎం.రమేష్ బాబు, పలు మండలాల వైసిపి కన్వీనర్లు, ఎంపిపిలు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

భూ సమస్యలపై ప్రత్యేక సదస్సు

ప్రజాశక్తి-మర్రిపాడు

మాట్లాడుతున్న జెసి రోణంకి కూర్మానాథ్

స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మంగళ వారం భూ సమస్యలపై రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మానాథ్ పాల్గొని మాట్లాడుతూ పెన్షన్, అంగన్‌వాడీ ఆయాను తొలగించడం వంటి అర్జీలు రాగా, ఎక్కువగా భూ సమస్యలు ఉన్నట్లు తెలిపారు. భూమి సర్వే నెంబర్ కంప్యూటర్ అడంగల్‌లో కనిపించలేదని లేదా ఆక్రమించుకున్నారని, తప్పులు తడకగా మ్యూటే షన్ జరిగిందని వంటి పలు సమస్యలు మండలంలోని 5 గ్రామాల ప్రజలు వివరించా రన్నారు. భూ సమస్యలు అధికంగా ఉన్న గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి భూములు రికార్డులను సరిచేయాలని అధికారులను ఆదేశించారు. త్వరలో మండలంలో భూ రీసర్వే జరిగే సమయానికి నిజమైన లబ్ధిదారులను గుర్తించి ఆ భూమి ప్రభుత్వమా.. పట్టాదారా.. అని రికార్డులను తయారు చేయాలన్నారు. జిల్లాలోని 37 మండలాల్లో రీసర్వే జరుగుతుందని, మర్రిపాడులో ఇప్పటి వరకు రీ సర్వే జరగలేదని అందుకోసమే ప్రత్యేక రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేశామని తెలిపారు. సోమవారాల్లో జరిగే స్పందనలో మర్రిపాడు మండలం నుండి రెండు గ్రామాల నుండి అర్జీలు వస్తున్నాయన్నారు. వాటి పరిష్కారం కోసం మండలస్థాయిలో రెవెన్యూ సదస్సు నిర్వహించా మన్నారు. అక్రమంగా మ్యుటేషన్ చేయించు కున్న, చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు. ఇప్పటికే ఒక క్రిమినల్ కేసు నమోదు చేశామని, రానున్న రోజుల్లో భూ సమస్యలపై రైతులకు నష్టం జరిగిన, ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చిన అటువంటి వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎస్‌సి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

ఎస్‌సి వర్గీకరణకు పార్లమెంటులో చట్టబద్ధత కల్పించాలని ఎంఎస్‌పి ఉమ్మడి నెల్లూరు జిల్లా కోఆర్డినేటర్ గొల్లపల్లి శ్రీనివాస్ మాదిగ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో బెజవాడ బాలగురవయ్య ఏర్పాటు చేసిన మహాదీక్షను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఎస్‌సిల వర్గీకరణను చేస్తానన్న హామీని, జరుగుతున్న పార్లమెంటు సమావేశాలను చట్టబద్ధత కల్పించి మాదిగ ఉప కులాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఎంఎస్‌పి పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పందిటి అంబేద్కర్ మాదిగ మాట్లాడుతూ 22, 23, తేదీలలో జిల్లా కలెక్టరేట్ వద్ద రిలే నిరాహార దీక్షలు జరుగుతాయని ఈ దీక్షా కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు. అదేవిధంగా వికలాంగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారికి రూ.3 వేల నుండి రూ.6వేల వరకు పెన్షన్‌ను పెంచాలన్నారు. వారికి ఇళ్ల స్థలాలు రెండు ఎకరాలు భూమిని పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో లక్కినేని అశోక్‌కుమార్, విహెచ్‌పిఎస్ నాయకులు గొల్లపల్లి వెంకటేష్, యద్దనపూడి రమణయ్య, గడ్డం రాజా, బకీర్ రమణయ్య, వికలాంగుల మహిళా నాయకురాలు బకీర్ శారద, గోచిపాతల ఆనంద్, గంగపట్ల మాధవ, బకీర్ కిరణ్, జి.పెంచలయ్య, యమనల కుమార్ పాల్గొన్నారు.

ముగిసిన ఇంధన పొదుపు వారోత్సవాలు

ప్రజాశక్తి-సీతారామపురం

పొదుపు వారోత్సవాలు నిర్వహిస్తున్న సిబ్బంది

జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు మంగళవారంతో ముగిశా యని విద్యుత్ శాఖ ఎఇ ఆనేటి శ్రీహరి పేర్కొ న్నారు. ఈ మేరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీగా వచ్చి బస్టాండ్ కూడలి వద్ద మానవహారం నిర్వహించి వినియోగదారులు విద్యుత్తును ఎలా పొదుపు చేయాలి, ఎలాంటి పరికరాలు వాడితే విద్యుత్ పొదుపు అవుతుందనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను నిర్వహించామన్నారు. ఒక యూనిట్ విద్యుత్ పొదుపు చేస్తే రెండు యూనిట్ల పొదుపు చేసినట్లుగా గణాంకాల ప్రకారం ఉందని ఇలా పొదుపు చేయడం వల్ల భూమిలో ఉండే ఖనిజ నిల్వలు మన భావితరాలకు అందించవచ్చని తెలిపారు. విద్యుత్ పొదుపును పిల్లల నుండి అలవర్చుకునేలా అవగాహన కల్పించాలన్నారు. రోజురోజుకు అధికమవుతున్న విద్యుత్ ఖర్చును తగ్గించి భవిష్యత్తుకు దోహద పడాల న్నారు. ఇంటింటా విద్యుత్ పొదుపు ఊరూరా వెలుగులు నింపుతుంద న్నారు. ఇలాంటి పలు అంశాలను వినియోగదారులకు తెలియపరచాలని ఆయన సిబ్బందికి సూచించారు. లైన్ ఇన్‌స్పెక్టర్ ధనుంజయ, లైన్‌మెన్లు, జెఎల్ఎంలు రమేష్, మురళి, హరి, సందీప్, నవీన్ తదితరులున్నారు.

28 నుంచి చంద్రబాబునాయుడు పర్యటన

ప్రజాశక్తి-కావలి

మాట్లాడుతున్న బీద రవిచంద్ర

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కావలి పర్యటనను జయప్రదం చేయాలని టిడిపి నేతలు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం సన్నాహక సదస్సు కార్యక్రమాన్ని కావలిలోని మన్నెం గోపాలకృష్ణారెడ్డి (ఎంజిఆర్) కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర మాట్లాడుతూ 28, 29, 30తేదీల్లో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నెల్లూరు జిల్లా పర్యటనకు విచ్చేయుచున్న సందర్భంగా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత బాధ్యత తీసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కందుకూరు, కావలి, కోవూరు నియోజకవర్గాలను "త్రిబుల్ కె"గా అభివర్ణించి చంద్రబాబు పర్యటన విజయవంతం చేద్దామని పార్టీ నాయకులు కార్యకర్తల హర్షధ్వానాల మధ్య వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా చంద్రబాబు పర్యటనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అందుకు కారణం జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న అరాచక పాలనకు స్వస్తి పలకాలనుకోవడమేనని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి పాలన గూర్చి గతంలో చంద్రబాబు ముందుగానే హెచ్చరించారని అప్పుడు ప్రజలు ఒక్కఛాన్స్ భ్రమలో ఉన్నారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రాన్ని చంద్రబాబు నాయుడు తప్ప మరెవరూ కాపాడలేరని ప్రజలకు అర్థమైందని తెలిపారు. చంద్రబాబునాయుడు ప్రతినిత్యం ఏదో ఒక కార్యక్రమం నిర్వహించి ప్రజలతో మమేకమవుతున్నారని తెలిపారు. పక్కజిల్లాలో చంద్రబాబునాయుడు పర్యటన బ్రహ్మాండంగా జరిగిందని, వాటికి ధీటుగా నెల్లూరు జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రతిఒక్కరూ వ్యక్తిగత బాధ్యత తీసుకొని పెద్ద ఎత్తున ప్రజలకు కార్యక్రమం గురించి తెలిపి, కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు షేక్ అబ్దుల్‌అజీజ్, జోన్ 4 ఇన్‌ఛార్జ్ అనగాని సత్యప్రసాద్, కావలి ఇన్‌ఛార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, కందుకూరు ఇన్‌ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు, మాజీ ఎంఎల్ఎ కంభం విజయరామి రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి, మాజీ జెడ్‌పి చైర్మన్ చెంచల బాబుయాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ తాళ్లపాక అనురాధ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంఎల్ఎ మేకపాటి కక్షసాధింపు చర్యలు

ప్రజాశక్తి-కలిగిరి

ర్యాలీ నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

ఉదయగిరి నియోజకవర్గంలో అవినీతి అక్రమా లను పెంచి పోషిస్తుండడంతో ప్రశ్నించిన టిడిపి నాయకుల, కార్యకర్తలపై ఎంఎల్ఎ మేకపాటి చంద్ర శేఖర్‌రెడ్డి కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నాడని మాజీ ఎంఎల్ఎ బొల్లినేని వెంకటరామారావు అన్నారు. స్థానిక టిడిపి క్యాంపు కార్యాలయం నుండి కలిగిరమ్మ సెంటర్ వరకు మంగళవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికిపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం మాజీ ఎంఎల్ఎ బొల్లినేని మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నియోజకవర్గంలో ఆహార, వాణిజ్య పంటలు పూర్తిగా దెబ్బతింటే రైతులను ఎంఎల్ఎ పరామర్శించాల్సింది పోయి, కాంట్రాక్టర్ల దగ్గర పైసలు వసూలు చేసుకుంటూ అభివృద్ధి మరిచాడని విమర్శించారు. నాలుగుసార్లు ఎంఎల్ఎ గా గెలిచి మేకపాటి ఉదయగిరికి వరగబెట్టిందేమీ లేదన్నారు. టిడిపి కార్యకర్తలపై కేసులు బనాయించడం తప్ప అభివృద్ధి వైపు చూడడం లేదని తెలిపారు. కలిగిరి మండలంలోని కృష్ణారెడ్డి పాలెంలో శ్మశానం పార్కు కోసం రోడ్డు పక్కన స్థలాన్ని వైసిపి నాయకులు ఆక్రమణ చేస్తే ప్రశ్నించిన మండల టిడిపి నాయకులపై కేసులు బనాయించమని అధికారులకు చెప్పడం సిగ్గుచేటన్నారు. నియోజకవర్గంలో తమ నాయకులు, కార్యకర్తల జోలికొస్తే ఉపేక్షించేది లేదని అధికారం శాశ్వతం కాదని మేకపాటి గుర్తించుకోవాలని బొల్లినేని హెచ్చరించారు. కార్యక్రమంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, మాజీ ఎంఎల్ఎ కంభం విజయరామిరెడ్డి, మాజీ జెడ్‌పి చైర్మన్ చంచల్‌బాబుయాదవ్, మండల కన్వీనర్ బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, కార్యదర్శి పి.వెంకట నాయుడు, సిహెచ్.జయరామిరెడ్డి, కాకు.మహేష్, సిహెచ్ తాతయ్య, మాదాల శ్రీనివాసులు, సిహెచ్ సుబ్బారెడ్డి, రాంబాబు, గంజం రాఘవేంద్ర, హజరత్ బాబు, బొగ్గవర వేణు, స్వర్ణ కొండయ్య, చాగంటి జైరాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పోలేరమ్మ ఆలయం వద్ద తొలిచాటింపు వేస్తున్న దృశ్యం

వైభవంగా పోలేరమ్మ ఉత్సవం

ప్రజాశక్తి-అల్లూరు

ఊరుపెద్దల సహకారంతో జనవరి 3వ తేదీన అంగరంగ వైభవంగా అల్లూరు పోలేరమ్మ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు అల్లూరు మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలేరమ్మ ఆలయం వద్ద ఉత్సవానికి తొలి చాటింపును వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగమ్మ, కలుగోళమ్మ, పోలేరమ్మ ముగ్గురు అమ్మవార్లను ఊరేగించి వారిని తిరిగి మళ్లీ ఆలయాలకు పంపుతామని వివరించారు. కాగా ప్రతియేటా జరిగే కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారన్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు సాంప్రదాయబద్ధంగా ఉత్సవాలను చేయటం ఆనవాయితీగా వస్తున్న ఆచారమన్నారు. చిన్నచిన్న పొరపొచ్చాలతో 30 ఏళ్ల అమ్మవారి ఉత్సవం ఆగిపోగా 9 ఏళ్ల నుండి అమ్మవారి ఉత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఇందుకు సహకరిస్తున్న ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు ఎలాంటి ఆటంకాలు లేకుండా అలాగే విఐపిలు అమ్మవారిని ప్రత్యేక సదుపాయాలు కలిగిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పలువురు ఊరుపెద్దలు పాల్గొన్నారు.

నేడు రివ్యూ సమావేశం

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కేతా వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంపై రివ్యూ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ సి.శ్రీనివాసులు తెలియజేశారు. బుధ వారం మధ్యాహ్నం 3గంటలకు నువ్వూరు పాడు సచివాలయంలో నిర్వహిస్తామన్నారు. అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఎంపిడిఒ కోరారు.

ఆర్‌డిఒ ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి-బిట్రగుంట : మండలంలోని అక్కరాజు వారి కంద్రిక గ్రా మంలో మంగళ వారం కావలి ఆర్‌డిఒ శీనా నాయక్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రభుత్వ భూమిని వివాదంలో ఉన్న భూమిని అటవీ భూమిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్కరాజువారి గ్రామంలోని భూములకు సంబంధించిన సమస్యలపై తనిఖీ నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా భూ సంబంధిత రికార్డులను పరిశీలించా మన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ లక్ష్మీనారాయణ, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన ఎంఎల్ఎ మేకపాటి

ప్రజాశక్తి-ఉదయగిరి

మండల పరిధిలోని గురుకుల పాఠశాలలో మంగళ వారం అటవీ శాఖ సిబ్బంది ఏర్పాటు చేసిన జగనన్న పచ్చ తోరణం కార్యక్రమాన్ని ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, నియోజకవర్గ ప్రచార కార్యదర్శి శాంతికుమారి ప్రారంభించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి కాలుష్య రహిత సమాజాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు. ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షణను బాధ్యతగా తీసుకోవాలన్నారు. ముందుగా కళాశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో విద్యార్థులు వారిని ఘనస్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించి పాఠశాల ప్రాంగణంలో సిమెంట్ రోడ్డు నిర్మాణం భోజనశాలను నూతనంగా నిర్మిస్తానని హామీని చ్చారు. తహశీల్దార్ సాన శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిడిఒ పి.ఐజాక్ ప్రవీణ్, ఫారెస్ట్ రేంజ్ అధికారి ఉమామహేశ్వర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ మురళీకృష్ణ, సొసైటీ అధ్యక్షులు కల్లూరు రమణారెడ్డి, గ్రామసర్పంచ్ ఆర్ భారతి తిరుపతి, కల్లూరు వెంకటేశ్వర రెడ్డి, గౌస్ మొహిద్దిన్, ఉపసర్పంచ్ షేక్ ముర్తుజా హుస్సేన్, మాజీ ఎంపిటిసి అడుసుమల్లి వెంకటేశ్వర్లు, ఉపాధి హామీ ఇసి శ్రీనివాసులు తదితరులున్నారు.

ఆర్‌బికెలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-దగదర్తి

రైతులకు అందు బాటులో ఉండే విధంగా ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన రైతు భరోసా కేంద్రాల్లోని ఎరువులు అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని అగ్రికల్చర్ ఎఒ ఎస్‌కె. అబ్దుల్‌రహీం మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎక్కువగా వరి పంట సాగు చేసి ఉన్నారని తెలిపారు. కావాల్సిన ఎరువులు ప్రతి ఆర్‌బికెలో అందుబాటులో ఉన్నాయన్నారు. ఎరువులు కావాల్సిన వారు తమ ఆధార్‌కార్డు వన్‌బి తీసుకుని గ్రామ వ్యవసాయ సహాయకులను దగ్గరకు వెళ్లి ఏరువులు తెచ్చు కోవాలని సూచించారు. మండలంలో లైసెన్స్ కలిగిన ఎరువు దుకాణాలు ప్రభుత్వం నిర్ణయించిన రేట్లు కన్నా ఎక్కువగా అమ్మితే వారిపై చట్టమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. డీలర్లు రైతులను ఇబ్బంది పెడుతున్నారని తమ దృష్టికి వస్తే వారిపై కఠినచర్యలు చేపడతామని హెచ్చరించారు.

పార్కుల ఏర్పాటుకు సన్నాహాలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు నియోజకవర్గంలోని సోమశిల, సంగం బ్యారేజీల వద్ద ఆత్మకూరు మేజర్ చెరువు సమీపంలో ఎకో టూరిజం పార్కులు ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు, ఆటవీశాఖ సహకారంతో ఈ ఏర్పాట్లు జరపనున్నట్లు ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకుని జగనన్న పచ్చతోరణంలో భాగంగా మున్సిపల్ పరిధిలోని ఎఎంసి అవరణలో ఆటవీశాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో జగనన్న పచ్చతోరణంలో భాగంగా 1.75 లక్షల మొక్కలను నాటినట్లు తెలిపారు. సోమశిల ప్రాజెక్టులో బోటింగ్ ఏర్పాట్లకు సన్నాహాలు చేస్తున్నట్లు, ఆదే క్రమంలో సంగం, బ్యారేజీల వద్ద ఆహ్లాదకర వాతావరణం నెలకొనేలా గ్రీనరీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. డివిజన్ పరిధిలోని ఆదురుపల్లి, తెగచర్ల మార్గాల్లో జాతీయ రహదారుల సర్కిళ్ల వద్ద గ్రీనరీ పెంపొందేలా అటవీశాఖ చర్యలు చేపట్టాలన్నారు.

యాచకులకు దుప్పట్లు వితరణ

ప్రజాశక్తి-కావలి : పాతూరులోని శారదా స్కూల్‌లో మంగళవారం కావలి బ్రాహ్మణ మహా సంఘం అధ్యక్షులు పివిఎస్ ప్రసాద్, గౌరవాధ్యక్షులు నందనవనం శ్రీహరిరావులు 30 మంది యాచకులకు దుప్పటి, టవలు, బ్రెడ్ ప్యాకెట్, బిస్కెట్ ప్యాకెట్ ఒక్కొక్కరికి రూ.500 వితరణ చేశారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు అసోసియేటెడ్ ప్రెసిడెంట్ ఎన్ మధుసూదనరావు పాల్గొన్నారు.

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
I.A.No. 1552 / 2018
O.S.No. 210 / 2018
కొంకా అన్నపూర్ణ - వాది / పిటిషనరు
Vs
దామా మహేంద్ర - ప్రతివాది / రెస్పాండెంటు
To,
దామా మహేంద్ర, తండ్రి సుబ్బయ్య,
సంతోష్ నగర్, విక్కిరాలపేట రోడ్డు,
కందుకూరు టౌన్ మరియు మునిసిపాలిటీ,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.
అయ్యా !
పై నెంబరు I.A.No. 1552 / 2018 లోని పరిహారం పిటిషన్ షెడ్యూలు జప్తు నిమిత్తం నీమీద పిటీషనరు దాఖలు చేసియుండుట వలన నీవు స్వత హాగా గాని, నీనుంచి సంపూర్ణముగా సంజాయిషీ పొందిన లాయర్ ద్వారా గానీ సదరు దావా ప్రత్యుత్తరములు చెప్పగలందుకు తే21-12-2022 దిన వాయిదా వేయబడియున్నది.కావున పై తేదీన ఉదయం గం॥ 10.30 లకు పై కోర్టు వారి ఎదుట హాజరైమీ సంజాయిషీని వ్రాతమూలకముగా తెలుపు కొనవలసినదిగా నిన్ను ఆదేశించడమైనది. పై తేదీ యందు నీవు హాజరు కాకుండా తప్పినయెడల నీ పరోక్షమందు పై దావాను తీర్మానించెదరు.
వాయిదా : 21-12-2022
పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
శ్రీ టి. గోపాలకృష్ణ మూర్తి
వాది తరపు అడ్వకేట్,కందుకూరు

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
O.S.No. 210 / 2018
కొంకా అన్నపూర్ణ - వాది
Vs
దామా మహేంద్ర - ప్రతివాది
To,
దామా మహేంద్ర, తండ్రి సుబ్బయ్య,
సంతోష్ నగర్, విక్కిరాలపేట రోడ్డు,
కందుకూరు టౌన్ మరియు మునిసిపాలిటీ,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.
అయ్యా!
పై నెంబరు దావాలోని పరిహారం డిక్రీకోరి నీ మీదవాది దాఖలు చేసియుండుట వలన నీవు స్వత హాగా గాని, నీనుంచి సంపూర్ణముగా సంజాయిషీ పొందిన లాయర్ ద్వారా గానీ సదరు దావా ప్రత్యుత్తరములు చెప్పగలందుకు తే21-12-2022 దిన వాయిదా వేయబడియున్నది.కావున పై తేదీన ఉదయం గం॥ 10.30 లకు పై కోర్టు వారి ఎదుట హాజరైమీ సంజాయిషీని వ్రాతమూలకముగా తెలుపు కొనవలసినదిగా నిన్ను ఆదేశించడమైనది. పై తేదీ యందు నీవు హాజరు కాకుండా తప్పినయెడల నీ పరోక్షమందు పై దావాను తీర్మానించెదరు.
వాయిదా : 21-12-2022
పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
శ్రీ టి. గోపాలకృష్ణ మూర్తి
వాది తరపు అడ్వకేట్,కందుకూరు

CHANGE OF NAME
I, SYED ATAHER (Old Name) resident of D.No: 20/1A-4-162/116, MGB Layout, Kothuru, Nellore -524004, SPSR NELLORE Dt, AP. Here by declare that I have changed my name as **SYED ATAHAR** (New Name) W/o. SYED ISMAIL.

BEFORE THE HON'BLE ARBITRAL TRIBUNAL AT CHENNAI
Comprising of The Sole Arbitrator - Hon'ble Sri.M.Mohideen Pitchai., Retired Judge (District and Sessions Judge) .No 323-157,First Floor,Linghi chetty Street,Paryys Chennai-600 001 Tamil Nadu
Arbitration Cases No. 691 /2022
(In the matter of Arbitration & Conciliation Act 1996)
BETWEEN:- M/s.Shriram Transport Finance CompanyLtd, Represented by its Authorized Signatory, 3rd floor, Srinivasa Complex, Srinagar Colony, Mini Bypass Road, Nellore, Andhra Pradesh - 524003 .... Claimant
And: 1. M/s.Sri Devi RajaRajeswari Auto Finance Being represented by its Managing Partner, Mr.Shek. Rajasahe Office at.25/2/1145 Opp Raja Rajeswari Temple,Dargamitta, Nellore-524 004. SPSR Nellore District,
2. Mr.Shek Rajasaheb, S/o siddaiah,D.No.26/11/525, BesideGovt.School,PadaruPalli Nellore- 524 004,SPSR Nellore District, Andhra Pradesh .... Respondents
NOTICE OF THE HEARING TO THE RESPONDENTS
Pl take notice that the above named claimant has filed the above claim statement against you for recovery of an amount of Rs.83,34,081 /-(Rupees Eighty - Three Lakhs Thirty-Four Thousands Eighty One Only) Hence you are hereby directed to appear before the Sole Arbitrator on 26-12-2022 at 3-30 PM either personally or through an advocate, otherwise the matter will be decided in your absence.
Date of Hearing :26.12.2022
A.VENUGOPAL, B.V.MADHUSUDHANA RAO
Advocates, Nellore, Cell:91820 60454, 90303 36339